REGEDN No 45
M 3813

విడిప్రతికి రూ౦-౧-౪

గోలకొండ పత్రిక.

౧౦౨౯౧౦
ప్రతి సోమ, గురు వారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక.

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౬ తారణ సం, ఫాల్గుణ బ ౧౫ (౨౬-౨-౧౯౪౫ ఫ.) సోమవారము ● సంచిక ౮౧

అక్షరాజ్యాలపై తుర్కీ యుద్ధప్రకటన

బ్రిటిష్ ప్రోత్సాహము విజయవంతమైనది

తుర్కీ శాసనసభా నిర్ణయము

లండన్ ఫిబ్రవరి ౨౪

ఫిబ్రవరి ౨౦వ తేదీనాడు బ్రిటిషురాయబారి, తుర్కీ విదేశాంగ మంత్రినికలిసి మాట్లాడి తమ ప్రభుత్వ పక్షమునుండి ఒక ఆహ్వానము నాతనికిచ్చెను. దానిలో క్రిమియాలో జరిగిన మిత్రరాజ్యాల ముగ్గురు ప్రముఖుల సమావేశపు తీర్మానముల ననుసరించి శాన్‌ఫ్రాన్సిస్కోలో జరుగనున్న శాంతి మహాసభయందు పాల్గొనదలచు ఏ రాజ్యమైనాసరే మార్చి ౧వ తేదీలోగా అక్షరాజ్యాలపై యుద్ధప్రకటన మొనర్చినచో మిత్రరాజ్య వర్గీయులుగా ఎంచబడి అర్హత సంపాదించుకొనునని యున్నది. దానిపై యీ విషయమును తుర్కీ జాతీయశాసనసభయందు ప్రవేశపెట్టివారి తీర్మానమును తెలిపెదమని బ్రిటిషు రాయబారికి జవాబు యివ్వబడెను.

పిమ్మట ౨౩ ఫిబ్రవరి నాటి మధ్యాహ్నము తుర్కీజాతీయ శాసనసభా సమావేశమై శీఅందు అక్షరాజ్యములపై యుద్ధప్రకటన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను, అని అంకారా రేడియో ప్రకటించుచున్నది.

తుర్కీ-బాల్కన్ సమస్యను నౌకాసెల్సు సమస్యను తేల్చుకొనుటకై మిక్కిలి ఆతురత గల్గియున్నదనియు అందువల్లనే శాంతి సమావేశమునందు పాల్గొన నిర్ణయించినదనియు రాజకీయ ప్రముఖులు అభిప్రాయ పడుచున్నారు. తుర్కీ యిప్పుడు మిత్రమండలి పక్షమువహించినందువల్ల యుద్ధ సహాయమేమియు కావాలనియు ఇదే పని ౧౮ నెలలక్రిందట తుర్కీచేసినట్లయితే ఎంతో సౌకర్యము గలిగియుండెడిదని బ్రిటిషువారు అనుకొను చున్నారు.—

గ్రామాలకు ప్రసవవిద్యా కేంద్రము

కస్తూరిబా వైద్యసంఘ సూచనలు

సేవాగ్రాం ఫిబ్రవరి ౨౪

కస్తూరిబా స్మారక వైద్యసంఘము ప్రప్రథమముగా సమావేశమై యీక్రింద ముఖ్యసూచనలను గావించెను. ఈసమావేశములో గాంధీజీగూడ పాల్గొనిరి.

ఒక్కొక్క ప్రసూతివైద్య, శిశురక్షణ శిక్షా కేంద్రము ౫ మైళ్ళ వ్యాసవర్తుల ప్రదేశమును లేక ౧౫ వేలనుండి ౨౦ వేల జనసంఖ్యగల ప్రదేశమును సేవచేయవలయును.

శిక్షణకొరకు ఎన్నుకొనబడువారు సాధ్యమైనంతవరకు గ్రామములనుండియే రావలయును. ఈశిక్షణ విధానము ఒక్క ప్రసవ వైద్యమునందేకాక, శిశురక్షణ గ్రామములయందలి స్త్రీలకు, పిల్లలకుకొంతవరకు వైద్యముగూడ చేయుఅర్హత నిచ్చునట్టిదై యుండవలెను. అనగా గ్రామములకు ఒక క్రొత్తరకపు వైద్యసహాయకురాలినిచ్చుట అభిప్రాయము.

ఈ కార్యనిర్వహణమునకై తొమ్మిది శాఖాసంఘములు ౩౧ మార్చివరకు ఎన్నుకొనబడవలయును. ఇందు మొదటిది శిశురక్షణ తర్ఫియతుకై మూడునెలల పాఠ్యప్రణాళికను తయారుచేయుటకును. రెండవది గ్రామవైద్య సేవకులను తయారుచేయు పాఠ్యప్రణాళికను, మూడవది నర్సుల తయారీ ప్రణాళికను, నాల్గవది గ్రామస్థులకు అనుకూలమై సర్వసమృద్ధమైనఆహారవిషయమును నిర్ణయించుటకును ఐదవది గ్రామ పారిశుద్ధ్యమును మలేరియా నిరోధక కార్యములు సాధించుటకును, ఆరవది గ్రామవైద్యమునకై చౌక ఔషధములను తెల్పుటకును. ఏడవది గ్రామాల కనుకూలమగు ఆరోగ్య పర్యవేక్షకులను, శానిటరీ ఇన్స్పెక్టర్లను తర్ఫియతుకై ప్రణాళికల తయారుచేయుటకును. ఎనిమిదవది ఆరోగ్యవిషయ ప్రచారమునకై కరపత్రములు వగైరా ప్రచురించుటకును, తొమ్మిదవదానిలోకొర్వారియొక్క ముగ్గురు సభ్యులుండి, వారు యితరమిషనరీ సంస్థలు చేయుచున్న గ్రామవైద్య పద్ధతులను గమనించి వానితో సంబంధము గల్పించుకొనుటకును నిర్ణయింపబడినది

ఫిలిప్సును ఇండియాసంబంధించినదిఏంటి?

ఇండియాలో అమెరికా వ్యవహారాల కమిషన్ గా జార్జిమెరిల్ అనేఅతన ఒక మంత్రిహోదాలో రూజ్వెల్టు నియామకంచేసి పంపినారు. అయితే లోగాయున్న ఫిలిప్సుసంగతి ఏమిటని సందేహాలు బయలుదేరినవి. బహుశా యిది ఫిలిప్సును వాపసు పిలిపించుకునేటందుకు ముందరిఎత్తేమోనని అనుకుంటున్నారు. ఫిలిప్సు దాదాపు సంవత్సరమునుండి ఇండియా వ్యవహారాలతో సంబంధము [illegible] యున్నాడు. అమెరికాస్టేటు డిపార్టుమెంటువారు మాత్రము ఫిలిప్సు ఇండియాకు రూజ్వెల్టుయొక్క స్వంత ప్రతినిధిగానే యున్నాడని [illegible]పడుచున్నారు.

బ్రిటన్ జపాన్‌తో యుద్ధము తప్పక సాగిస్తుంది

యాల్టా సమావేశమునుండి రూజ్వెల్టుఅమెరికాకు తిరిగివెళ్ళుతూ అలెగ్జాండ్రియాలో చర్చిల్‌తో మరల కలిసెను, అందు యితరవిషయాలకంటె ఒక్క ముఖ్యవిషయంమాత్రం నిక్కచ్చిగా తేలిపోయింది అదేమంటే జర్మనీని ఓడించినతర్వాత బ్రిటిషుప్రభుత్వము తమకున్న శక్తినంతా జపానుపైకి త్రిప్పుటకు దృఢనిశ్చయమైయున్నదని చర్చిల్‌గారు సాఫుగా చెప్పివేసినారు. ఇంతలో ఆదే ప్రయత్నములో నిమగ్నమైయున్న తమసైన్యాలను బలపరచడంలో శ్రద్ధ తీసుకొంటుందట.

వేవెల్ దేశాయి సంప్రతింపులు

లండన్ ఫిబ్రవరి ౨౩

ఇచ్చటి రాజకీయ వర్గాలలో, యీమధ్య జరిగిన వేవెల్ భూలాభాయ్ దేశాయిల సంప్రతింపులను గురించి వైస్రాయిగారు భారతదేశమున జాతీయప్రభుత్వ స్థాపనలో కాంగ్రెసులీగు సభ్యులతోపాటు ప్రస్తుత కేంద్రశాసన సభాసభ్యులను కొందరినిగూడ చేర్చుకునేటట్లయితే ఒప్పుకొంటామనినారనీ, అటువంటి ప్రభుత్వ స్థాపనకుముందు కాంగ్రెసు లీగులు నూతనప్రభుత్వ నిర్వహణమునందు ప్రాతినిధ్యము విషయములో ఒక తీర్మానమునకు వచ్చుట ముఖ్యమని తెలిపినట్లు తె[illegible]యుచున్నదని ఫ్రీప్రెస్ పత్రికా లండన్‌విలేఖరి వ్రాయుచున్నాడు

జులై ౧వ తేదిలోగా జర్మనీ పతనము

న్యూయార్కు నుండి వచ్చిన ఒక వార్తనుబట్టి మిత్రమండలి నాయకులు జర్మనీతో యుద్ధము నేడో రేపో ముగింపవచ్చునని అనుకొంటున్నప్పటికీ మిత్ర సర్వసేనాధిపతులు మాత్రము [illegible] అయితే ఏప్రిల్ ౧. లేకుంటే జూలై ౧వతేదిలోగా కాగలదని అనుకుంటున్నారు.

జర్మను వ్యాపారస్థులు డా॥ షాట్ మరియువాన్ పేపన్‌ల ద్వారా శాంతిప్రయత్నములుచేయ ఆతురత పడుచున్నారని తెలియుచున్నది. కాని హిట్లరుగాని హిమ్లర్‌గాని [illegible] తుదివరకును పోరాడ నిశ్చయించినట్లు [illegible] తెలియుచున్నది.

> **గమనిక**
>
> హోలీ పండుగ సెలవుల కారణముచే వచ్చే పత్రిక అనగా 1 మార్చి 1945 గురువారము నాటి పత్రిక వెలువడదు.
>
> గో. ప. వ్య.

యుద్ధవార్తలు

రష్యారంగము

బెర్లిన్ నగరమునకు సూటిగా దూసుకొనిపోవుచున్న మార్షల్ జుకోవ్ సైన్యములు ఓడర్‌నదీతీరమున విడిసి శత్రువును నలగగొట్టుచుండగా, ఆగ్నేయమునుండిగూడా ఉపద్రవమెక్కువ అయినది. ఆ వైపునుండి మార్షల్ కోనీవ్‌సైన్యాలు నైసీనదిని దాటటానికి ౭౦ మైళ్ళ ప్రదేశములో అనేకమారులు ప్రయత్నము చేసినారు. తుదకు ఆసైన్యము నైసీనదిపైయున్న గూబెన్ అనే ప్రదేశమునకు రెండుమైళ్ళదూరము వరకు వచ్చియున్నవని తెలుస్తున్నది. ఈ గూబెన్ అనే ప్రదేశము బెర్లిన్‌కు ఆగ్నేయముగా ౫౫ మైళ్ళ దూరములోను ఫ్రాంక్‌ఫర్టుకు ౩౦మైళ్ళదూరములోను యుండి బెర్లిన్‌కు రక్షణ బురుజువలె యున్నది. కోనీవ్‌యొక్క ఈపురోగమనమువల్ల అతనిసైన్యములు యించుమించు జుకోవ్‌సైన్యాలకు సమీపించినట్లయినవి,

జర్మనులు బెర్లిన్‌ను ఖాళీచేస్తారా!

ఇప్పుడు జర్మనులకు ఒక గొప్ప చిక్కు వచ్చిపడినది. మార్షల్ జుకోవును ఎదిరించుటకై తమ సైన్యాల నన్నిటినీ ఓడర్‌నదీ ముఖమునకు తెచ్చినట్లయితే అటునుండి కోనీవ్‌సైన్యములు. సెటిన్ నగరమువైపునయున్న జుకోవ్‌సైన్యములు జర్మనులను పూర్తిగా చుట్టుముట్టగలవు. కనుక యిప్పుడు జర్మనులు తమ పూర్తిసైన్యమునన్నా బలియివ్వవలె లేదా మెల్లమెల్లగా బెర్లిన్ రక్షణశ్రేణులను తరువాత బెర్లిన్‌నగరమునుగూడా వదలి వెళ్ళవలసి వస్తుంది. ఇటువంటి సమస్యే స్టాలిన్‌గ్రాడ్‌వద్ద గూడా వచ్చి జర్మను సేనానులలో భేదాభిప్రాయాలు వచ్చినవి. ఏమాత్రము యుద్ధము లేకుండానే బెర్లిన్‌ను వదలివే కారంటే జర్మనులకు గొప్ప నైతికమైన దెబ్బకదా.

పోజనాన్‌వద్ద జర్మనులు సుమారు నెలదినముల నుండి ప్రతిఘటించుచుండిరి. ఆట్టిప్రదేశమునుండి రష్యనులు జర్మనులను పారద్రోలిరి. వాస్తవంలో ఐదారుదినాలక్రిందటనే ఆప్రదేశాన్ని జర్మనులు ఖాళీచేసి మేకపోతు గాంభీర్యముగా [illegible]రాటము సాగిస్తున్నట్లు తెలిసింది. బ్రెస్లోవద్దరష్యనులుముందుకు నడచి నాల్గుప్రదేశములను పట్టుకొన్నారు. డాన్జిగ్‌కు ౪౦ మైళ్ళదూరములో యున్న మరొక ప్రదేశము గూడా రష్యనులు వశపరచుకొనిరి.

పశ్చిమరంగము:-

పశ్చిమరంగములో అమెరికన్‌సైన్యాలురోయర్ నదిపైనున్న డ్యూరెన్ అనుపట్టణముపై శతఘ్నిదళంతో గొప్పదాడిని సల్పుచున్నవనిజర్మనువార్తలు తెలుపుచున్నవి. తరువాతవచ్చిన వార్తలనుబట్టి అమెరికను దళములు రోయర్‌నదినిదాటి డ్యూరెన్‌పట్టణమునందు నాల్గవవంతును పట్టుకొన్నవని శత్రువులు తెలుపుచున్నట్లు తెలిసినవి. ఇదేరంగములో మూడవదళము [illegible]

ఇప్పుడు [illegible] శత్రు భూమిలో [illegible] సైన్యములు వచ్చి దిగునోయన్న భయము జర్మనులను బాగుగా ఆవహించినది. అటువంటిదేదైనా సంభవించే పరిస్థితుల్లో వశవలసిన జాగ్రతలనుగురించి జర్మనులు ముందుగానే తమ ప్రజలకు తెలియపరచుచున్నారు

[illegible]

హైదరాబాదు యుద్ధవారము

ఫతేమైదానములో గొప్ప మిలిటరీప్రదర్శనాలు, టాటూలు

తేదీలు — సమయము

మంగళవారం	27 ఫిబ్రవరి 1945	రాత్రి 9-30	నుండి	11-30	వరకు
బుధవారం	28 ..	సాయ 6-0	నుండి	8-00	వరకు
గురువారం	1 మార్చి 1945	రాత్రి 9-30	నుండి	11-30	వరకు
శుక్రవారం	2 ..	సాయం 6-00	నుండి	8-00	వరకు

ప్రతి దినము కార్యక్రమములో మార్పుండును.

ప్రదర్శనములో హైదరాబాదు ప్రజలుచూచ అవకాశముగల్గు కొన్నిముఖ్యాంశాలు యీక్రిందయివ్వబడుచున్నవి

- కృత్రిమ యుద్ధాలు: క్రొత్తక్రొత్త యుద్ధ ఆయుధాలుకనిపెట్టినందువల్ల ప్రస్తుతయుద్ధములో ఎంత మార్పువచ్చినది తెలియగలదు
- యుద్ధశకటములుఆగురుర్పాటు గలిగించు కార్యములు ప్రదర్శించును.
- దర్జాఆయన గుర్రపురౌతులు తమపూర్వ ఔన్నత్యమును స్మృతికి తెచ్చుచు, యీయుద్ధములోగూడా గుర్రపురౌతులు ఎట్టిఘనకార్యములు చేయగలరో చూపుదురు.
- ఆయుధ సామగ్రి సృష్టి చరిత్ర ఆదిమనివాసుల యుద్ధపద్ధతులను స్పష్టీకరించును
- అగ్నిమారకుల అద్భుతచర్యలు చూడతగినవి.
- సివిల్‌దళములు తమచాతుర్యమును ప్రదర్శించును
- హైద్రాబాదు యువకులు,యీదేశపు భావోన్నత్యమును చాటుదురు.
- "ప్రపంచ జాతులు" అన్నీ పారివిద్యములో పాల్గొంటవి

టిక్కెట్లు ౪ అణాల నుండి ౫ రూపాయలవరకు

ఒక్కొక్క మోటరుకు అందులోని మనుష్యులతో సహా రు౧౫ కారుపార్కింగ్ టిక్కెట్లు దొరుకును. ఒకటివంతున ఫతేమైదానములో దొరుకును.

దొరుకుస్థలములు— సికింద్రాబాదులో సికింద్రాబాదుక్లబ్

హైద్రాబాదు
౧ ఆర్మీ హెడ్‌క్వార్టర్
౨ హిమాయత్ మిలిటరీ క్లబ్
౩ టౌనుహాలు
౪ మిసెస్ గిల్బర్టు కూసాబ్ చెరువు
౫ ఫతేమైదానంవద్ద టిక్కెట్లమ్మే స్థలములలో!

గోలకొండ పత్రిక

తారణ సం॥ ఫాల్గుణ బ॥ ౧౪ సోమవారము

శాసనసభలో - ప్రచురములు

౧

ఈ ఫర్వర్దీ ౧౩౫౪ ఫ. నాడు, చాల కాలము తరువాత, ఎన్నియో సాల్లు ఈ సంవత్సరమున తారీఖు ఒక మారుదూవచ్చి, మన శాసనసభ సమావేశమైనది. దీనిలో జరిగిన రెండు కార్యములు ప్రత్యేకముగా చెప్పదగినవి.

౧. హిజ్ ఎక్సలెన్సి ఛతారి నవాబు (మన ప్రధానమంత్రి)గారి చిత్రపటము శాసనసభా కూటములో బహిర్గత మొనర్పబడినది.

౨. మన ప్రధానమంత్రిగారీ సమావేశము నకు ప్రారంభోత్సవము సల్పిరి.

పైవానిలో మొదటి కార్యమును మన విద్యాశాఖమంత్రి, గౌరవనీయులగు నవాబ్ మెహదియార్జంగు బహదర్ గారు జరిపిరి. ఈ సందర్భమున వారు మన ప్రధానమంత్రి గారి యోగ్యతా విశేషములు కీర్తించిరక్కని యుపన్యాసము నొనర్చుచు, వీరి కాలము నందే మన రాజ్యమున ప్రజల మనోభీష్టములకు తగినవిధమున రాజ్యాంగ సంస్కరణములు అమలులోనికి రాగలవని తమ ఆశను చెప్పిరి. ఇది చాల సంతోషప్రదమైన మాటయే, మన రాజ్యముకొరకు రాజ్యాంగ సంస్కరణముల ప్రకటన ౧౭ షహరేవరు ౧౩౪౯ ఫ. నాడు జరిగినది, అదిజరిగినేటికి ౫సంవత్సరములు దాటినవి; ఆరవ సంవత్సరమున ఏడు నెలలు గడచినవి. మరియైదునెలలు పూర్తియైనచో ఆరవ సంవత్సరము పూర్తియై మనము ఏడవ యేటబడెదము, మన సంస్కరణాల అమలు ఎప్పుడు జర్గునో నిర్ధారణగా చెప్పక, ఇప్పటి ప్రధానా మాత్యుని పాలనకాలముననే మనకు సంస్కరణాల లభించగలవను ఆశను వెలిపుచ్చవలెను, ఈ నవాబ్‌సాహెబు గారు చాలకాలముదయతో మనను పాలించు చుందురను సంతోషవార్తను ప్రకటించినవారైరి, దీనికి సంతోషించనివారుందరు.

గౌ. నవాబ్‌సాహెబుగారు మరియొక సంగతికూడ సెలవిచ్చిరి. వారిట్లనిరి:—

రాజ్యాంగ సంస్కరణల విషయమున హైదరాబాదు రాజ్యము ఏ దేశీయ రాజ్యమునకును తీసిపోదు.

ఈవిషయమునమేము గౌ. మంత్రిపుంగవులతో నేకీభవించ జాలమని తెల్పుటకు చింతిల్లుచున్నాము.

రాజ్యాంగ సంస్కరణాల విషయమున మనము నిజముగా విచారించినచో, అనేక దేశీయ రాజ్యములు మనకంటె చాలచిన్న వైనను మనకుమించి ఉత్తమ స్థితిలో నున్నవని చాటి చెప్పగలము. ౧కోటి ౬౦ లక్షల ప్రజలుగలిగి, హిందూదేశములోని దేశీయరాజ్యములలో ముఖ్యమైనదిగా నెంచబడుచున్న మన రాజ్యమునందు శాసనసభ ౧౩౦౭ ఫసలి ఇస్ఫందారు నెలలో స్థాపింపబడినట్లు ప్రభుత్వ ప్రచురణలు తెలుపుచున్నవి. అనగా మన శాసనసభ స్థాపింపబడి నేటికి ౫౧ సంవత్సరముల కాలము దాటినది. ౫౨ వ సంవత్సరము జరుగుచున్నది. అట్లుండియు, సభ్యుల సంఖ్యా విషయమునసేమి, ప్రాతినిధ్యమునసేమి, అధికారములవిషయములసేమి ప్రారంభమున నీసంస్థ ఎట్టిదిగ నుండెనో నేటికిని చెప్పదగిన ఎక్కువమార్పు ఏమియు లేదు, [illegible] ఒక [illegible] మాత్రము ఎన్నుకొనబడుచున్నారు. [illegible] ఇష్టము ప్రతినిధులు హైకోర్టు వకీళ్లవలనను, మరి యుద్దరు జాగీర్దారుల వలనను ఎన్నుకొనబడుచున్నారు, అంతే, ప్రజా ప్రతినిధుల యునిదాము ఒక్కటైన వానికో లేదు.

ఇక అధికారముల విషయమునకు చూతమునన శాసనసభలో చిత్తుశాసనములను చర్చించుటతప్ప మరేపనియు జరుగుటాలేదు. ప్రభుత్వాధికారులపైన ప్రశ్నలువేసి జవాబులు పొందుటకుగాని తీర్మానముల ప్రవేశపెట్టి చర్చించుటకుగాని, ఆదాయ వ్యయపట్టీకలను గురించి చర్చలు జరుపుటకుగాని అధికారము [illegible] లేదు. నేటికాలమున ఏనాగరిక రాష్ట్రముకొరైనను నరేశాసనసభను [illegible] ఉండి తీరును. ఇట్టిస్థితిలో మనరాజ్యాంగ స్థితిని గురించి గౌ.మంత్రివర్యులు వర్ణించిన మాటఎంత వరకు నిజమైనదో [illegible] చింపదగినది

మా అభిప్రాయమున గౌ.మంత్రివర్యుల ఉపన్యాసములోని ఈ భాగము [illegible] ప్రాయుటలేదు. ఏదోపొరపాటు జరిగినది. శాసనసభాకార్యదర్శిగారు ఈయంశమును పరిశీలించి పొరపాటు జరిగినచో సవరణను ప్రకటించుట చాలమంచిదని మా సూచన. రెండవ విషయము మరియొక సారి వ్రాయుదుము.

౧౨ వ తెనాలి తాలూకా
గ్రంథాలయ మహాసభ

ఫిబ్రవరి ౧౧ వ తేదీ వల్లభాపురం గ్రామములో ౧౨వ తెనాలి తాలూకా గ్రంథాలయ మహాసభ శ్రీమతి ఈడ్పుగంటి వెంకట [illegible] గారి యధ్యక్షతను జరిగెను. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమహాసభ కార్యదర్శియు [illegible] శ్రీకోదాటి నారాయణరావుగారు సభను ప్రారంభించిరి.

సాయంత్రము ౫ గంటలకు మహాసభ [illegible] ఏర్పాటుచేయబడిన పందిరిలో మహాసభ ప్రారంభ మయ్యెను. ఆహ్వాన సంఘాధ్యక్షుల [illegible] స్వాగతము పలికిరి. శ్రీకోదాటి నారాయణరావుగారు సభను ప్రారంభించుచు గ్రంథాలయోద్యమము ఆంధ్రులు నాటియున్న [illegible] ప్రత్యేకవిశిష్టతయనియు, [illegible] దేశంతో పాటూరా గ్రంథాలయాలు [illegible] [illegible]

[illegible] కాలయములలో నుండదగిన పుస్తకములు [illegible] స్త్రీలు గ్రంథాలయాలు చేయదగిన సేవను [illegible] యు ప్రబోధించిరి.

సభయందు అంగీకరింపబడినవాటిలో యీక్రింది తీర్మానములు ముఖ్యమైనవి.

గ్రంథాలయముల [illegible] [illegible] కొంతగాను మహాసభ ౧౯౪౨ సం॥ అగస్టులో [illegible] తాలూకాను [illegible] [illegible]

[illegible]

ని.రా. పద్మశాలీకష్టనివారణ
సంఘసభవారు
ఆమోదించిన తీర్మానములు

కీ. శే. శ్రీమాన్ దాసరి [illegible] గారి మరణమునకు యీసభవారు చింతించుచు వారియాత్మకు శాంతి నొసగ దేవుని ప్రార్థించుచున్నారు.

జాగీరు సుబ్బారావు [illegible] పన్నును [illegible] శ్రీ ప్రభువుగారికిని ప్రభుత్వమునకును యీసభవారు కృతజ్ఞత తెలుపుకొనుచు సదరు చోటులలో పెట్టిచాకిరి ఇత్యాది బాధలను తొలగించ తగుచర్య తీసుకొనగోరుచున్నారు.

ప్రభుత్వమువారి ఆజ్ఞలను లక్షించక పెట్టిచాకిరి చేయించుకొనుచున్న గ్రామాధికారులపై కఠినమైన చర్యతీసుకొని యీ మానవకళంకయుతమైన యీ పద్ధతిని మనరాష్ట్రములో మొదలంట నిర్మూలమొనరింప ప్రభుత్వమువారిని యీసభవారుకోరుచున్నారు

పెట్టిచాకిరివలన బాధలను అనుభవించుచున్న పద్మశాలీయుల విషయమున పాటుబడి సహాయమొసగిన ఆంధ్రమహాసభవారికి యీసభవారు కృతజ్ఞత తెలుపుకొనుచు యిఁక మీదకూడ యిటువంటి విషయములలో [illegible] కులజులకు తగుసహాయమొసగ కోరుచున్నారు.

ఈసభకు అధ్యక్షులుగా ఏన్నుకొనిన శ్రీమాన్ [illegible] బలరామ్ [illegible] గారు [illegible] గారు [illegible] ప్రభుత్వమువారికి తెలిపి శ్రీ మాన్ [illegible] నారాయణదాసుగారు సమయమున సభకువిఘ్నము కలిగింప తలచియత్నించినందులకు యీసభవారు వారియీకృత్యమునునిరసించుచున్నారు. సదరు విషయమునతగువిచారణ సల్పి యథార్థమును కనుగొనవలెనని ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు.

ఆయాగ్రామములలో కొందరు కులపెద్దలు మహాసభ తీర్మానములకు వ్యతిరేకముగా కట్టడలతీసుకొని విరుద్ధముగా వర్తించుచున్నారు. మరియు గ్రామాధికారులతో రహస్యముగా కలసి కులజులను కష్టపెట్టుచున్నారు. మహాసభ తీర్మానాను సారము అయోగ్యులైన యిట్టికులపెద్దలను తొలగించివారి స్థానములయందు విశ్వాసపాత్రులను యోగ్యులను నియమించవలెనని యీసభవారు తీర్మానించుచున్నారు.

నిర మనరాష్ట్రములోని పద్మశాలీయుల కష్టవిమోచనకు గాను విశాలమైనకార్యక్రమమేర్పరిచి పని సాగించుట అవసరమని యీసభవారు గుర్తించుచున్నారు. మరియు ప్రచారకులను [illegible] కలుజులను అవసరములు తెలుసుకొనవలసియున్నది. ముఖ్యముగా యీపనుల నేరవేర్చుటకు సంఘమునకు ఆర్థికబలము చాలా అవసరమైయున్నది. గానకులాభిమానులెల్లరు తగుద్రవ్య సహాయమొసగవలెనని యీసభవారు కోరుచున్నారు.

నల్గొండ [illegible] పద్మశాలీయుల కష్టనివారణకై స్వార్థమును త్యజించి సేవచేయు [illegible] కృషిచేయుచున్న యువక శిరోమణి శ్రీమాన్ గుండ్ల నరసయ్యపంతులుగారి మరియు శ్రీయుత [illegible] చంద్రయ్యగారి మరియు శ్రీయుత [illegible] శ్రీ రంగంగారి కృషిని ప్రశంసించుచు నిజాం రాష్ట్ర పద్మశాలి కష్టనివారణసంఘమువారు కృతజ్ఞతా వందనములర్పించుచున్నారు.

కార్యనిర్వాహక వర్గం

౧ అధ్యక్షులు శ్రీమాన్ కొండ లక్ష్మణ బాపూజీగారు, హైద్రాబాదు

౨ ఉపాధ్యక్షులు శ్రీమాన్ గుండ్ల నరసయ్యపంతులు గారు.

౩ కార్యదర్శి శ్రీయుత బోగ పాపయ్యగారు మోత్కూరు

౪ సహాయకార్యదర్శులు,

శ్రీయుత ఆంబళ్ళ నర్సింహ్మంగారు మోత్కూరు

౫ శ్రీయుత [illegible] శ్రీరంగంగారు హైద్రాబాదు

౬ కోశాధికారి శ్రీయుత బోగ చిన్నయ్యగారు మోత్కూరు

భారతీయ రాకుమారుడు
సొమ్ములదొంగ

కీ॥ శే॥ పుదుకోట మహారాజాగారి కుమారుడు సిర్కి మార్తాండపు దుక్కోట అనే అతను న్యూయార్కు నగరములో ౫౫వేల డాలర్ల విలువగల ఆభరణములు దొంగిలించినాడని నిర్ధారింపబడినాడు. ఇతనికి ౨౮ సంవత్సరములు ఇతనితల్లి ఇంగ్లండులో యున్నది.

తనవద్దయున్న ధనమంతయు వ్యయమైపోయినందు వల్ల దొంగతనము చేసినానని యీ మనుడు ఒప్పుకున్నట్లుగా పోలీసువారు చెప్పినారు ఈయన లోగా ౧౯౪౩లో న్యూయార్కు నగరంలోనే ౨౫ వేల డాలర్లసొమ్ము దొంగిలించుకొని పెళ్లి యింగ్లాండులో అమ్ముకొన్నాడని ఇంకొకచోట పదివేలడాలర్లు కొట్టివేసినాడని తెలిసినది.

ఇతనిని పదివేల డాలర్ల జమానతుపై వదలిపెట్టుటకు న్యాయాధిపతులు నిరాకరించిరి. ఫిబ్రవరి ౨౬ వతేది వరకు ఠికాణాలో ఉంచినారు.

క్రైస్తవుల వివరములు

[illegible] క్రైస్తవుల [illegible] [illegible] వృద్ధి చేసి [illegible] [illegible]

[illegible] కద అని ప్రశ్నించిరి.

ఆంధ్రజాతీయపక్ష
ప్రకటన ౨

రైతులకు కొన్ని సూచనలు

వరంగల్ ౨౧ ఫిబ్రవరి

మక్తెదార్లు—ఇజారదార్లు— జాగీర్దార్లు పెద్దపెద్ద దార్లు మున్నగు భూస్వాములు తమ షిక్మీదార్లనుండి రైతులనుండి - కాస్తు కార్లనుండి - ఖరీఫు లేవిధాన్యము యకరమునకు (౬౦) అడవిశేర్లు వసూలుచేయుచున్నారని మావద్దకి వరంగల్ తాలూకాలోని చాలాగ్రామాల రైతులనుండి వార్తలువచ్చినవి. షాపల్లి ఇజారాతాలూకా వరంగల్‌నుండి ఇట్టి సమస్యయే మావద్దకిరాగా ప్రభుత్వమువారి ముందు పెట్టి దీనివల్ల జమీందారీరైతులలేవికంగా దెబ్బ తాకుచున్నది నివరించవలయునది. పదీ ఎకరములకు తక్కువశేవ్యము చేసినవారలనుండి (౩౦) శేర్లకు అధికము వసూలుచేయగూడదను ప్రభుత్వ యభిప్రాయము మావాదనకు అనుకూలముగా నున్నదనియు చాలారైతులవలెనే జమీందారీ రైతులనుండి వారు శేవ్యముచేసిన భూమిని, పైరును యనుసరించిలేవీ ధాన్యము తీసికొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరియున్నాము.

ఈనెలలో హనుమకొండలో శ్రీ అవ్వలు తాల్లుకాదారుగారి, శ్రీసూబేదారుగారి యధ్యక్షతలలో జరిగిన ఆహారసభలలో పాల్గొనిన ఆంధ్రప్రముఖులు అందు శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావు మాదపాటి రామచంద్రరావు ఉదయరాజు రాజేశ్వరరావు గారలు ఈవిషయమున వేరువెంగ పన్నువిషయమున బాగుగా చర్చించి [illegible]యుండిరి.

ప్రభుత్వాధికారులు పైవిషయములను గ్రహించి పదియెకరములకుతక్కువ శేవ్యముచేసిన ఇజార మక్తా జాగీరు జమీందారీ రైతుల కాస్తుకార్లనుండియు ఎకరమునకు శే ౩౦ ముప్పదిశేర్లు ఖరీఫు లేవి ధాన్యం తీసికోవలయునని ఎక్కువవసూలు చేయగూడదని ఉత్తర్వులు పంపుటకు నిర్ణయించినారు, కావున వరంగల్ తాలూకాలోని మక్తా ఇజారా జాగీరు రైతులేకాక తెలంగాణమందలిరైతుసోదరులందరు ఈవిషయంగమనించి లాభపడగలరని మనవి.

వేరుశనగ శేవ్యముపై పన్ను వసూలుచేయు విషయము ప్రభుత్వమువారికి ఆంధ్రనాయకులు రైతుల హితమును దృష్టియందుపెట్టుకొని తమ యభిప్రాయ సలహా యొసంగిరి. విచారణలోనున్నది. అంతవరకు అనగా జమాబందివరకు వేరుశనగపై పన్నులు వసూలుచేయగూడదని అధికారు లభిప్రాయపడ్డారు. ప్రత్యేక కారణములున్నవని గ్రహించి జమాబందీ వరకు అపుదలచేయ నిర్ణయించారు.

కావున వ్యవసాయకులు, రైతులు తమకుగల ఆహార సమస్యపై ప్రతిరోజు కలుగుచున్న నష్టములు, సంశయములు, దూరముచేసికొనుటకు ఆంధ్రజాతీయ పక్ష కార్యాలయము వరంగల్‌జిల్లా, హనుమకొండ సూబేదారి శ్రీనివాస విలాస్ వచ్చిన అవసరసహాయము లభించగలదు,

భవదీయుడు
పెండ్యాల రామానుజరావు
ఆం. జా. పక్ష కార్యదర్శి
ఓరుగల్లుజిల్లా

నేతగాళ్లకు సుదినమే

౨౨-౨-౪౫ హైదరాబాద్

నేటి మధ్యాహ్నము శ్రీ రెడ్లలోదారగారి ఆఫీసు యొద్ద వందలకు వందలు నేతగాళ్ళు నూలు పెట్టెలకొరకు క్యూలో వేచియుండుట చూచితిని, ఈ కమీషనరుగారి ఆజ్ఞవల్ల సికింద్రాబాదునూలు అసోసియేషన్ వారు ప్రతినేతగానికి (౩)పెట్టెల చొప్పున పరిమిట్లు జారీ చేయవలసినదని (Certify)చేశారు. ఈ (Certify)ఏవాటి షరతు లేకుండానే జరిగినది. అనగా ప్రతినేతగాడు తమతో మూడేండ్లలో కొనినా కొనకపోయిన నేతగాడని తెలిస్తేసరి. వారికి సర్టిఫై చేశారు, ఇదికూడా ఒకమేలే కాని యీ నేతగాళ్ళలో కొందరు కరీం నగరం జిల్లా నల్లగొండ జిల్లా భువనగిరి మొదలగు ప్రాంతాలకుచెందిన వారున్నారు, వీరందరు ఈసికింద్రాబాదు డిపోకువచ్చి కొనవలెనన్న ఎంతవ్యయ ప్రయాస అవుతుందో అందరికి తెలిసిన విషయమే. ఇదే అనుగ్రహము కొంత దాగా వ్యాప్తము కావలెనన్న కమీషనరుగారు మొగ్గాల రెడ్డులను ఇనెస్పెక్టర్లద్వారా ఎత్తించి అయాకేంద్రాలలో నూలు డిపోలు ఏర్పాటుచేయించిన నేతగాళ్ళకు ఈలాటి ఇబ్బందులుగూడా లేకుండా పోయిగా వారు తమ పరిశ్రమను వృద్ధిజేసి దర్జలకొరకను తీర్చుదురు, అందరు నేతగాళ్ళు నూలువస్త్రముల ఏకీభవింపురని కోరుచున్నాను. ఇట్లు

నేతగాళ్ల శ్రేయోభిలాషి,

ని. రా. ఆంధ్ర మహాసభ
హైద్రాబాదు - జిల్లా కమిటీ

ఆంధ్రమహాసభా నియమానుసారము ౨౬ వ ఫిబ్రవరి ౧౯౪౫ (౨౫వ ఫర్వర్దీ ౧౩౫౪ ఫ) సోమవారం సాయంత్రం ౫గం. ౬౦కు జిల్లాకమిటీ కార్యాలయము—సుల్తానుబజారు—లో ప్రతినిధుల సమావేశ మగుదున. ఈ సమావేశమునందు జిల్లాకమిటీ ఎన్నికలు [illegible] ఎన్నిక జరుగును, కావున ప్రతినిధులెల్లరు [illegible] [illegible] ప్రార్థన

ఇట్లు
కార్యదర్శులు,

కూనూరు వార్తలు

కూనూరు అనుగ్రామము వరంగలు జిల్లాలో చేరినది, దానికు జనాభా ౫౦౦ లకు పైగా కలదు. నెల్లుట్లలను బ్రాహ్మణవ్యాపారీవారల మధ్య ఇంతవరకు ఈగ్రామములో సర్కారీబడులు పాఠశాలయొకటిగూడా లేదు. స్వంతఖర్చుచే ౩-౪ పాఠశాలలు పెట్టుకొని గ్రామవాసులు పిల్లలకు విద్యనేర్పించుచున్నారు. సర్కారీ పాఠశాలయే స్థాపితమైనయెడల రెండుమూడువందల బాలురు విద్యనభ్యసింప పోవుచుండెదివారు. టపాసౌకర్యమూ అంతకు లేదు. వరదన్నపేట పోస్టునుండి వుతూత్‌నాని నెలకు ఒకసారిగూడా సరిగారాదు. అపురంగాదాదునుండి కూనూరుకు "జ్వరం వస్తూవున్నది వస్తగానున్నది." అని పత్తర్తంత్రవాసిన జ్వరగ్రస్తులు వచ్చిన నెలలో జాంసు పుట్టునది ఒక్కగ్రామమునైన ఈగ్రామమునకు జాతర ౧౦ మైళ్ళదూరమున గలదు. సర్కారీ పాఠశాల సమీపమున లేనేలేదు, సర్కారీ కానూసులు గస్తీలు. ఈగ్రామ వాదులకు అసలేతెలియ పుసరాకారీ ధాన్య గ్ర[illegible]హ[illegible] తహశీలు వసూలు వగైరామట్టుపట్టులన్నో నున్నట్లుగా నుండగా వారికుండు సౌకర్యాలు ఏల ఈగ్రామమునకు ఉండగూడదు. కావున యీబీదరైతులమొరవిని తొందరగా యీకష్టములు గట్టెక్కించగలరని దయామయులగు ప్రభుత్వమువారిని వేడుకొనుచున్నాము.

ఇట్లు
ఒక కూనూరువాసి

ఓంజండా ఉత్సవము

హైద్రాబాదు ౨౪ ఫిబ్రవరి

హోలీపండుగ సందర్భములో ౨౭ ఫిబ్రవరి ౧౯౪౫ తేది మంగళవారమునాడు హైదరాబాదు కృష్ణగంజులో ఆర్యసమాజమువారి ఆధిపత్యమున శ్రీ వినాయకరావుగారిచే ఉదయము ౧౦ గంటలకు "ఓం" ధ్వజారోహణముజరుగును, సాయంకాలము ౩ గంటలకు ఓం పతాక ఊరేగింపు జరుగును. శ్రీ వి. వెంకటస్వామిగారు ధ్వజమును అక్బారూధులై ధరింతురు. ప్రభుత్వాజ్ఞ ప్రకారము యీఊరేగింపునందు ఆయుధములు ధరింపరాదు.

ఇట్లు
మంత్రి ఆర్యసమాజ్: కృష్ణగంజ

బర్మాతో వ్యాపారము

బొంబాయి, ఫిబ్రవరి ౨౦

శత్రుహస్తములనుండి ఆక్రమింపబడినబర్మాను పునర్నిర్మాణముచేసి యుద్ధపూర్వ స్థితికి దెచ్చు ప్రయత్నములు జరుగుచున్నవి. షీస్వోజిల్లాయంతయు శత్రురహితము చేయబడి ప్రస్తుతము మిలిటరీ పాలనమునందే యున్నది ఇప్పటియింకా జపాను రూపాయిలుకొన్ని గ్రామములలో అమలులో యున్నవి కాని వారిచ్చువది రూపాయిలకు మన ఒక్కరూపాయి యివ్వబడుచున్నది ఇట్టిపరిస్థితిలలో పునరాక్రమిత బర్మాలో వ్యాపారము చేయుట కొరకై బ్రిటిషు వ్యాపారస్తులకు సమాన హక్కులుండవలయునను ఆందోళన బొంబాయి ఓయ్యాపు వర్తకులు జరుపుచున్నారు దీని కంతకు కారణము యిప్పటికప్పుడే కొన్నిబ్రిటీషు వ్యాపారసంస్థలకు బర్మాలో వ్యాపారము చేయుటకు అధికారము యివ్వబడినవి ఇంతేగాక దీని అనుజ్ఞలు అగ్నేయాసి యా సర్వసేనాధిపతుల నుండి పొందవలయునట్లో రిస్కరహస్యము భారతీయ వ్యాపారస్తులకుదిక్కులుగలుగ జేయుచున్నది వీటికితోడు లండను నందలి కొందరు కన్సర్వేటివ్ పక్షమువారు బర్మావిషయమున చేసిన ప్రకటన (Blue Print) యందలి విషయాలపై అనుమానములనుదలపరిచి ఆందోళనకు కారణమగుచున్నవి.

శ్రీ రంగాపురం
బ్రహ్మోత్సవము
వనపర్తి

ఇందుమూలముగా సమస్తజనులకు తెలియ పరచడమేమనగా కర్నూలు మరియు పరిసర ప్రదేశములలో "కలరా" మున్నగు అంటువ్యాధులు ప్రబలియున్నందున యీసంవత్సరము తారీఖు[౨౭]ఫర్వర్ది మొదలు [౧౦]ఆర్దిబెహస్తు వరకు జరుగబడు జాతర (ఉత్సవము) ప్రత్యేకముగా స్థానికులకు మాత్రమే వీలుగా యేర్పాటు చేయబడినది. కావున అన్య ప్రదేశములవారు యీఉత్సవమునకై రావలెదని ప్రకటించుచున్నాము, ఇందుకువ్యతిరేకముగా ఎవరైన వచ్చినచో వారిని మరలించుటకు తగు చర్య తీసుకొనబడును.

ఇట్లు
అవ్వలు తాలుక్దారు,
వనపర్తి.

వెర్రివెంగళప్పకవిలె

కొత్తయముడా, పాతయముడా?

తెలంగాణా ఆంధ్రుల అదృష్టం పండింది. ఒకటికి మించి రెండు ఆంధ్రమహాసభలు ఏర్పడినవి. ఒకటికిబదులు రెండైతే అందరు తృప్తిఅయి సంతోషిస్తారు. కానికొందరు ఏడుస్తున్నారు వారికి ఏమంటే అంతయిష్టమేమో? ఇక మనదేశసేవకులు పుష్కలంగా దొరుకుతారన్నమాట! ఇదివరకు దేశసేవకులు ఈ తెలంగాణాలో ఎవరైనారనీ అంటూ అంటున్నారు. తెలివిగలవారు అనగా నిపుణులు ఎవరైనారనీ మ. ఘ. వ. నిజాం ప్రభువు గారే మొన్ననే వ్రాయలేదా!

అయితే రెండు ఆంధ్రమహాసభ లేర్పడటంలో ఒక చిక్కువచ్చింది. రెండు పార్టీలవారున్నూ ఒకే పేరు పెట్టుకున్నారు. అందుచేత ప్రజలు రెంటిని గుర్తించేదానిలో కష్టమౌతుంది. అందుచేత ఒకటి కామరెడ్ల ఆంధ్రమహాసభ అని ఇంకొకటి ఉత్తగా ఆంధ్రమహాసభ అని అంటే సరిపోతుందేమో అందరూ ఆలోచించండి—అయితే ఉన్నంతమాట అంటే ఉరికే అచ్చిరాదంటారు.

ఈ రెండు మహాసభలవల్ల మూడవవారు లాభము పొందుతాడని కొందరనుకొంటారు. ఇది కొత్తయముడా పాతయముడా అన్నకథవలెఉంది. అదే మంచి[illegible] మాకేగా చెప్తాను వినండి.

సుబ్బిసెట్టి తన ఏకైక కుమారుని వివాహం సందడిలో ఉండినాడు, సెట్టిగారు కాంటా దుకాణములోని ధర్మాదాయంతో తిరుపతికి మూడు మార్లువెళ్లివచ్చినందున యమభటులు స్వయంగా ఎదురై సెట్టిగారూ మీ "ఫర్‌లాన్" అయింది. దయచేయండి అని అన్నారు. భయపడితే పని చెడుతుందిఅని గడ్డముపోడు గంభీరాన్ని తెచ్చుకొని దర్జాగాఇట్లన్నాడు "జవాను సాహేబులూ సలాములు మీకే హుకుం ఇచ్చినది. కొత్తయముడా పాత యముడా అది తెలుసునామీకు" యముని చప్రాసీలు ఒకరిమొగం ఒకరు చూచుకొన్నారు. కొత్త యముడేమిటయ్యాఅని ఒక డడిగినాడు, సెట్టి ఇట్లన్నాడు. "ఓస్ ఇంతేనా మీ తెలివి ఈ దినం హిందువచ్చిన పేపర్లలో 'రాయిటర్' వార్తలో పాతయముడు లెవీ గల్లాలో జనులగల్లాలు దదాయించినాడనీ శక్తిత్రయంవారు డిస్మిస్ ఉత్తర్వుచేసి కొత్త యముణ్ని ఏర్పాటుచేసినారు. అనుబంధక్కాలలో మొదటిపేజీలోనేఉందిచూడుకో ఇది మీకింకాతెలియనేతెలియదు. కావలిస్తే తక్షణంపోయి విచారించుకొనిరండి నేనెక్కడికిపోతా! ఎన్నాళ్ళకైనా మీ కచ్చేరీకి రాక తప్పదుకదా!" యమజవానులు ఉక్కిరిబిక్కిరియై చలో చలో అదేమిటో తెలుసుకొని వస్తాము. అని వెళ్లిపోయిరి. వెళ్లి నరకలోకంలోని పోలీసు కచ్చేరీలో చూడగా పాత యముడే ఉండినాడు. వీరి తత్తరపాటును చూచి యముడు ఏమిటీ సంగతి. అని విచారించగా సుబ్బిసెట్టిచెప్పిన వార్త వినిపించిరి. సాధారణముగా దండధారికార్యాలను చేయువారికి తెలివితక్కువ కాన యముడున్నూ దిగ్గరిల్లి పోయినాడు. అభటులను వెంటబెట్టుకొని బ్రహ్మలోకంలో తాతయ్యనుచూచి "తాతా ఇదేమన్యాయం నన్నెందుకు బర్తరఫ్‌చేసినాడు. ఇంకా పెన్షనుకు రెండేండ్లకాలముంది. కొత్తకొత్త హుకుములు కొల్పలు వచ్చినప్పుడే కాస్త సంపాదించుకోనియ్యకుండా అప్పుడేనన్ను మూలను కూర్చోపెట్టావా అని ఏడ్చినాడు. "ఒరే అబ్బాయీ నాకేమీ తెలియదురా ఈవేళ రేపు అంతా నిరంకుశత్వంమించిపోయింది. ఇది సలహా ప్రభుత్వకాలము కాన శివుడేమిచేసినాడో అక్కడకేపోయి విచారించు యముడు కైలాసానికి వెళ్లినాడు. అప్పుడు శివుడు ఎంతకాలం

అని గౌరీశంకర శిఖరమెక్కి అద్భుత దివ్యధనంలో సార్వభౌమ రంగు పడేల్ ఆట. ఆడుతూ ఉండినాడు. శివుడు కొత్తనోట్ల కట్టలను కొట్టుకొట్టి ఉండేను వేసి ఓడి పోయిఉండినాడు అసమయంలో యముడువచ్చి తన యేడ్పు యేడ్చినాడు. "[illegible] ఉల్లాసంగ నీయేడ్పు వినేదానికి నాకు పురసత్ లేదు. గెట్ఔట్! ఇప్పుడు అర్థిసెన్సు [illegible] లగ్గి ఉల్లాంటర ధరం విష కళిసర్వం [illegible] రికే యిచ్చినాము, అక్కడికేపోయి విచారించుకో" అని అరచి యమున్ని వెళ్ళగొట్టి తన పేకాటలో నిమగ్నుడైనాడు. యముడు మెల్లగా కాశీ [illegible] దానికి వెళ్లినాడు. అక్కడ అట్లాంటిక్ చార్టర్ [illegible] తనుతో చలిమంట కాచుకొంటూ ఉండిన ఆంగ్ల ప్రపంచ సామ్రాజ్య అర్థిసెన్సు చర్చిల్‌గారు శ్రీ విష్ణుదేవునికి వంగి సలాములుకొట్టి "బాజార్ కొత్తయముణ్ని ఏర్పాటు చేసినారట, నాకు [illegible] రెండేండ్లయి "త్రాష్" ఇయ్యింది మహాప్రభో నేను లంచాలు తిన్నాననీ కాని చౌర్యన్యం చేసినట్లుకాని ఏ సాక్ష్యంకూడా లేదు. ఏదిన్నీ రుజువు కాలేదు. అవి మనవి చేసుకున్నాడు. విష్ణు దేవుడిట్లా అన్నారు ఒరే బేవకూఫ్! నిన్ను డిస్మిస్ ఎవ్వరు చేసిరి కొత్త యమ డైరెక్టరు జనరల్‌ను ఎవ్వరు ఏర్పాటుచేసిరి. నీవు దొంగ డాక్టర్ సర్టిఫికెటుతో సహాఏమారీ సెలవైనా పెట్టుకోకుండా నీ కచ్చేరీ వదలి ఏట్లావస్తివి. అని అరచినాడు. పాత యముడు తెల్లబోయినాడు, "సర్కార్ నరలోకంలో సుబ్బి సెట్టిరాయిటర్ హులాతో మాజవానులకు చెప్పినాడు" అని అన్నాడు. "ఓరీ దద్దమ్మా ఈ యుద్ధ కాలములో అబద్ధము [illegible] ప్రాష్ల నిబద్ధం గపాలు. అని నీకు తెలియదా! పత్రికల వారు ఈదినం చెప్పువార్త రేపు చెప్పలేదంటారు. గెట్అవుట్! మళ్లీ ఇట్లాంటి తెలివి తక్కువపని చేస్తే కొత్తయమున్ని నిజంగాపంపిస్తాము. "అని యమున్ని న దర్బారునుండి వెళ్ళగొట్టినాడు.

పాతయమునికి సుబ్బిసెట్టిపై పెట్టరాని కోపం వచ్చినది. అరే బఖల్‌కాబచ్చా నన్ను హోలాను చేసినావు. కదా "అని ఆదే జవానులనుపంప తక్షణం సుబ్బిసెట్టిగాన్ని పకడ్కేలావ్ అని గర్జించినాడు మళ్లీజవానులువచ్చేవరకుసుబ్బిసెట్టిమునిమనుమని పెండ్లి అవుతూవుంది. యముడు ముల్లోకాలు తిరిగేదివ్యకాలం మానవులకుకొన్నితరా లౌతుందికదా యమభటులువచ్చి మారాజ్ చలో! ఇత్పుమనీపని వస్తిస్తాం పదా "అని అన్నారు. తెలుసుకొన్నా రేమయ్యా ఏ యముడో మీరేమాలోకం ఒక దినం ఆగివుంటే యదార్థం తెలిసివుండేది . మర్నాటి రాయిటర్‌లోతవార్త పొరపాటని రానే వచ్చెను, మాలోకంలోమన లోని హిట్లర్ చర్చిల్ జర్నార్డుషావంటి వారెందరో యెన్నో మార్లు పత్రికలలో చచ్చిపోయి మరునాడే బ్రతికినారు. మీ కొత్తపాత యములవార్త అట్టిదే, అని అన్నాడు. అదంతామాకు తెలియదు పదా అని లాగికొని పోయినారట. కొత్తపాత యముల చర్చ వల్ల సుబ్బిసెట్టితోపాటు నరలోకంలో ఎందరో రెండుతరాలు ఎక్కువగా జీవించినాడు. ఇదిస్కాందపురాణ మార్గమగు కామరెడ్డి ఖండములోని పురాణ కథ. అనుమానముంటే హైదరాబాదు వెంకటేశ్వర ప్రెస్సులో అచ్చయినస్కాందపురాణాన్ని తిరిగేసి చూడండి, అబద్ధమని అనేవారుపిచ్చిలో పుట్టినంటివారు.ఎవరైనాఉంటే ఉంటారు. వారిప్రలాపాలను లెక్కపెట్టవద్దండి!ఇప్పటికేగ్రంథంపెరిగిపోయింది మిగరా ముచ్చట్లు మరుదు పత్రికలో వ్రాస్తాను, చిత్తగించండి,

౧౦౦-౦-౦ కి రు. ౨-౦-౦ చొ॥ మామూళ్ళు ఇస్తే నేకాని యిప్పట లేదంటున్నారు. యిది నిజమే. యీ మధ్య కొందరు రైతులు స్వయముగా ధరం తెచ్చుకొనుటకు రసీదులు తీసుకపోతె. మీకు తకావి రకం బాకీ వున్నారు అది మినహాయించి యిస్తామన్నారు. రైతులే కాదు పటేలుపట్వారీలు [illegible] బత్తివీవలన. నేగేదార్లకు మామూళ్ళు యివ్వ[illegible] హౌజా జేగాక్ కాలేదనియూ, తకావి బాకీ [illegible] వాళ్ళ చెల్లుబెట్టుకుంటామనియూ లెవీ రకం అపుతున్నారు. (ఉదా॥ సింగారెడ్డి హలెం మాబుస్సుర్రి) మామూళ్ళుయివ్వినవాళ్ళ [illegible] [illegible] [illegible] కాపు [illegible] తన్నా న్నె కావుమూరుపుదు, రైతు[illegible] రకం [illegible] అంజుమనా [illegible] రకం రైతు[illegible] అంజుమనా బ్యాంకునుండి రకం రైతుల[illegible] యిస్తే [illegible] యిస్తే ఆటుకంటే మేము [illegible] రైతుల [illegible] [illegible] యీ విషయము[illegible] రైతులకు యీ [illegible] కోరుచున్నాను.

లెవీధాన్యపు దబ్బులో కోత

గత సం॥రం గోదాములకు లెవీధాన్యం తోలుక వచ్చిన బండ్లకు గేటు చీటీ రు. ౦-౩-౦ మాఫీ యిచ్చారు. మొత్తంబండ్లకు లోకల్ యూనిట్ భరించినదని విన్నాము, కాని యీ సం॥రం గేటు చీటీ ఖర్చు రైతులే భరించాలి, యిదిగాక రు. ౧౦౦-౦-౦ కి రు. ౦-౨-౦ మార్కెటు పన్ను చెల్లించవలసినదని మార్కెటు అధికారులు రైతులచేత, పటేలు, పట్వారీలచేత ఖరారు నామాలు వ్రాయించుకుంటున్నారు, రైతులకు అసలు ధరలోనే ధారుగలు భరించాలి. యిదే అన్యాయం అనుకుంటే పైగా యీ సం॥రం కొత్త పన్నులవలన పల్లాకు ఒక అణా తగ్గింపు. యిందువలన రైతుకు యెంత నష్టమున్నదో చూడండి. మా తాలూకా విస్తీర్ణము షుమారు ౨౦ మైళ్ళు వుంటుంది. ౨౦ మైళ్ళనుంచి ధాన్యం తెచ్చే రైతుకు బారుగ కనీసం రు. ౪-౦-౦ అవుతుంది. బండిమీద ౬ పల్లాలకంటే ఎక్కువధాన్యం తెచ్చుట సాధ్యంకాదు. బారుగ, గేటి చీటి, మార్కెటు పన్ను కల్పితె రు. ౪-౩-౦ అవుతుంది. అంటే పల్లాకు రు. ౦-౧౧-౬ తగ్గుతుందన్నమాట.-(యిదిగాక పటేలు పట్వారీలు పల్లాకు రు. ౦-౮-౦ కా చేస్తారుగా) బారుగలు రైతు భరించుట సరా౯దృష్టిలో న్యాయమైతె, గేటు చీటి ఖర్చు, మార్కెటు పన్ను అయినా లేకుండా పై అధికారులు చేయవలయునని తెల్పుచున్నాను,

కార్పొరేషన్‌కు యింకి పల్లాధాన్యం లేని రైతులనుకూడా కొని యివ్వమని ఫుడ్ యిన్‌స్పెక్టరు బెదిరింపు

ఈ ౧౨ ఫిబ్రవరి ఉదయం ఖమ్మంమెట్టు తా॥ ఫుడ్ యిన్‌స్పెక్టరుముత్తగూడెం వచ్చి రైతుల పిలిపించి యింకి పల్లాధాన్యం ఖుష్ ఖరీదుకు కార్పొరేషన్‌కు యివ్వాలని అన్నారు. కొందరు రైతులు మాకుటుంబ వ్యవసాయ అవసరాలకే చాలవంటే కూలీలకు, జీతగాండ్లకు డబ్బులు యివ్వండి మీరు కొన్నటునండి, అని చెప్పినారు, మరికొంతమంది రైతులు, మావద్ద ధాన్యం లేదంటే కొని యివ్వండి, అని బెదిరించాడు, వ్యవసాయ, కుటుంబ ఖర్చులకు ధాన్యం చాలని రైతునుండి వసూలు చేయకూడదని నాసూను వున్నప్పటికీ, యిన్‌స్పెక్టరుపై విధంగా చెప్పుటవలన రైతులలో చాలా ఆందోళన కలిగి, లెవీస్కీము పైననే అసంతృప్తి కలుగుచున్నది. పై అధికారులు ఈ విషయాలలో తగు చర్య తీసుకొని చెడలయుటు రైతులకు నష్టము, అటు లెవీస్కీముయుద్దేశ్యము లకే భంగము కలుగుతుంది. ఇట్లు

డి. రామారాం,

సీ॥ అం॥ ఖమ్మంతాలూకా కమిటి సభ్యుడు

లెవీవసూళ్ళలోపాలు

ఎక్కువ తక్కువ కోతలు

౭-౨-౧౯౪౫

లెవీధాన్యము అంజుమనా ఆధ్వర్యముక్రింద కాటాలు వేసుకుంటారని తెల్యగానె ప్రజలు చాలాసంతసించారు అంజుమనా ఆధ్వర్యమున లోకల్‌యూనిట్ వారుచేసిన అన్యాయాలుమాత్రి జరుగుటలేదు. అయినా లోకల్ యూనిట్‌వారు తమపెత్తనం పోయిందని అంజుమన్‌మీద వ్యతిరేకత తెచ్చుటకు శేర్లుయెక్కువ వేయించాలని ప్రయత్నించారు, కాని ఆంధ్రమహాసభకార్యకర్తల కృషి ఫలితంగా అంజుమనా వారిసహాయమువలన వారి ఎత్తులువిఫలమయినవి కానియిప్పుడు అంజుమనావారు బ్యాంకు అధికారవర్గములో పలుకుబడికలవారు వస్లుతెస్తే పంకి ఒక్కశేరే వేసుకున్నారు అమాదిరి వడ్లె రైతులు తెస్తే ఇవి ఖుష్కి ధాన్యా (తెరుకులు నల్లవడ్లుంటాయి) అవినీటికి పంకి రుజూ నెం.౨ ధరయేయివ్వగలమని చెప్పుకొని ఆమేశర్లు యివ్వవలసినదనిచెప్పు కుంటున్నారు బ్యాంకు అధికార వర్గములో పలుకుబడిగల వారు తెచ్చిన ధాన్యం కంటే మంచి ధాన్యం తెచ్చినప్పటికీ మూడుశేర్లు వేసుకుంటున్నారు. యిదేమండీ అంటే "పరీక్ష చేయించండి యెంతకడుగు. కాలిపోవుందో పల్లాకు అంత యివ్వమని" రేసుకున్నారు, పరీక్ష చేస్తే యెంతమంచి ధాన్యములోనైనా ౩, ౪ శేర్లు [రాలు-మట్టి] తరుగుపోతుంది. అందుచేత రైతులు యేరో ఒకవిధంగా సరిపెంచుకొని వేసిపోతున్నారు, యెవరైనా పంచాయితిపెట్టితె బండ్లు తీసుకవెళ్లి బాగుచేయించుకరమ్మంటున్నారు, ఏ బండ్లలో యీలాపని యెక్కడపడతారు. పాపము రైతులు విధిలేక వారుఅన్నట్టు యిచ్చిపోతున్నారు, మొత్తముమీద యీక్రిందివిధంగా లోటుకోతలు చేసుకుంటున్నారు,

ధాన్యము	నెంబరు	శేర్లు
సాంబలు	నెం ౧, ౨	౩
రాజభోగాలు	నెం ౨	౩
కుసుమ,కోనామణి తక్కిన పెద్దవడ్లు	నెం ౧	౩, ౪
తెరుకులు (నల్లవడ్లు కలిసివుండును ఉ య్యం ఎర్రపాలు)	నెం ౧	౬

పై విధంగా వేసుకుంటున్నారు. తెరుకులు బియ్యం బాగుగానే వుండును. అయినా ఆరుశేర్లు వేసుకొని నెం. ౧ రు. లో వేస్తున్నారు. రాజభోగాలు సన్నవడ్లు అయినప్పటికీ నెం. ౨ రు. లో వేస్తున్నారు, సాంబలలో కొంచెము యెక్కువైనా పెద్ద వడ్లగింజ కనుపించితె నెం ౨ రు లో వేస్తున్నారు, కాని ఎక్కువశేర్లు వేస్తె నెం ౧ రు లో వేస్తారు. నెం ౧, ౨ ల్లు రైతులకు ధరలు తగ్గించుటకు, యెక్కువ శేర్లు వేయుటకే, సన్నవడ్లు అన్ని (నెం౹, ౨ ల్లు) ఒక గోదాములోనే పోస్తున్నారు, రైతులకు ధరలు తగ్గించి యెక్కువ శేర్లు వేస్తున్నారే కాని సన్నబియ్యం అన్ని నెం ౧ రేగా అమ్మి ఎక్కువ లాభము తీయుటకు కాదా! యీ విధముగాచే యుటవలన రైతులకు చాలా నష్టము కలుగుచున్నది. బాధ్యతగల వారు, అంజుమనా అధికారుల దృష్టికి యీ విషయాలన్ని తెచ్చాము.అయినా ఇంత వరకు తగినట్టు దిద్దుబాటు జరుగ లేదు

లెవీధాన్యపు విలువ నేరుగా రైతుకు అంజుమనా బ్యాంకునుండే యివ్వాలి

లెవీధాన్యం యీ సం॥రం చాలా గ్రామాలనుండి, పటేలు, పట్వారీలు ఎక్కువ వసూలు చేస్తున్నందువలన. రైతులే స్వయముగా గోదాముకు తీసుకవచ్చి దాఖల్ చేయుచున్నారు, కాని ధాన్యం దాఖల్ చేసి రసీదులు రైతులవద్ద ఉన్నప్పటికీ [illegible] రైతులకు యివ్వుటలేదు. పటేలు, పట్వారీలకే యిచ్చేరయుటున్నారు, పటేలు పట్వారీలు [illegible] రైతులకు పల్లాకు రు. ౦-౨-౦ తగ్గించి యిస్తున్నారు. "ఎందుకు తక్కువచేసి యిస్తున్నారంటే తహశీలులో రసీదు నేగేదారుకు నగ్గిసవీసుకు ను.

గోలకొండ పత్రిక
Golkonda Patrika
Vol 19 No 81 | Published on every Monday and Thursday, Hyderabad-Dn | 28 - 2 - 45

హైదరాబాదు శాసనసభా సమావేశము

శ్రీ ఛత్తారీ నవాబ్‌గారి చిత్ర పటావిష్కరణము.

క్రొత్త పన్నులకై బిల్లుల ప్రవేశము

హైదరాబాదు ఫిబ్రవరి ౨౨

నేడు ప్రారంభమైన హైదరాబాదు శాసనసభా సమావేశమును ప్రారంభించుచు, ప్రధానామాత్యులగు శ్రీ ఛత్తారీ నవాబ్‌గారు, యుద్ధ సహాయమునందును, రక్షణ, ఆహార, యుద్ధానంతర ప్రణాళికలయందును ప్రభుత్వ ప్రయత్నంబులో ప్రజాసహాకారమును అభినందించుచు, ముందుగూడ యిట్లే ప్రవర్తించినయెడల ప్రజల్లోను ప్రభుత్వాధికారుల్లోను, నూతన స్థైర్యముగల్గి రాష్ట్రాభ్యుదయమునకు తోడ్పడగలడనియు, యుద్ధానంతరం హైదరాబాదురాష్ట్రమునకు సర్వతోముఖాభివృద్ధి గలుగగలదనియు, దానికి ప్రాతిపదికగా రాష్ట్రమునందు వ్యవసాయ వాణిజ్యాభివృద్ధి అవసరమనియు, తత్సానుకూలమునకై వ్యవసాయవాణిజ్య కళాశాలలు స్థాపింపబడి రాష్ట్రమునందే కార్యములయందు నిపుణులను తయారు చేయవలయుననియు సూచించిరి,

పిమ్మట శాసనసభయందు ప్రవేశపెట్టబడనున్న నూతన బిల్లులనుగురించి క్లుప్తముగా శ్రీవారు వివరించిరి. తదుపరి తమ ఉపన్యాసమును ముగించుచు, శ్రీ ఛత్తారీ నవాబ్‌గారు, మన రాష్ట్రమునందలి జాగీర్దారులు, తమతమ జాగీరులయందలి ప్రజల ఆర్థికారోగ్య, వైజ్ఞానికాభివృద్ధికై మిక్కిలి శ్రద్ధతోని కొనవలయుననియు, దినదినము అభివృద్ధి మార్గమున పోవుచున్న నేటి కాలపరిస్థితుల కనుగుణ్యముగా నడచుకొనుచు తమ ప్రజల ముఖ్యావసరములను పూర్తిచేయకపోయినచో అసలుకే మోసము రావచ్చుననియు హెచ్చరించిరి.

ప్రారంభోపన్యాసానంతరము, పూర్వపు ప్రధానామాత్యుల సరసన కౌన్సిల్ హాలులో హిజ్ ఎక్సలెన్సీ ఛత్తారీ నవాబ్ బహద్దర్‌గారి చిత్రపటావిష్కరణము శాసనసభా కార్యదర్శియగు గౌ. నవాబ్ అస్కర్‌యార్జంగ్ బహద్దర్‌గారి కోరికపై గౌ. నవాబ్ డాక్టర్ సర్ మెహిదీయార్జంగ్ బహద్దరుగారు గావించిరి. ఆ సందర్భములో సర్ మెహదీయార్జంగుగారు ప్రధానామాత్యుల వారి రాజ్య నిర్వహణ విశిష్టతను కొనియాడిరి, శ్రీవారు కార్యనిర్వాహక వర్గాధ్యక్షులుగనుండు కాలముననే శీఘ్రముగ అమలు జరుపబడవలయునని ప్రజలు ఆశించుచున్న నూతన రాజ్యాంగసంస్కరణలు ప్రారంభింపబడుననిఆశించుచున్నామనియు రాజ్యాంగ సంస్కరణల విషయమున హైదరాబాదు సంస్థానము ఏయితర సంస్థానమునకును వెనుకబడి లేదనియు పలికిరి.

వీరి ఉపన్యాసము తరువాత ఆర్థిక సభ్యులగు గౌ. గులాం మహమ్మదుగారి అధ్యక్షతనసభ ఆర్థిక సంబంధమైన బిల్లులు చర్చించెను. వీనిలో వినోదములపన్ను బిల్లుకూడ ఉన్నది.

వినోదములపన్ను బిల్లు నిర్బంధముగ ధనమును దాచపెట్టు బిల్లు భీమాబిల్లు అను మూడు ప్రభుత్వ పక్షపు బిల్లులు నేడు శాసనసభలో చర్చకు వచ్చినవి. సభ వినోదములపన్ను బిల్లును అంగీకరించి తక్కిన రెండు బిల్లులను పరిశీలించి వానిపై నివేదికలను సమర్పింపవలసిందని సెలక్టు కమిటీలకు ఒప్పగించినది,

గౌరవనీయులైన శ్రీ గులాం మొహమ్మదుగారు ఈ రెండుబిల్లులు సెలెక్టు కమిటీల నివేదికలు వచ్చినతరువాత ఒక ప్రత్యేక సమావేశము ముందు పెట్టబడునని చెప్పిరి.

వినోదములపన్ను బిల్లు, వినోదములపై పన్నువసూలు చేయు అధికారము హైదరాబాదు పురపాలక సంఘముయొక్క వశము చేయనున్నది. ఈ బిల్లు ప్రకారము పురపాలకసంఘము వసూలుచేసినపన్ను లోనుండి నూటికి పదివంతులుతనఉద్యోగులఖర్చుల నిమిత్తముంచుకొనితక్కిన వంతులుయుద్ధసమయములో ప్రజల రక్షణకై గైకొనబడుచున్నట్టియు ముందు గైకొనబడునట్టియు చర్యల ఖర్చులకై ప్రభుత్వమునకు చెల్లించవలెను. పన్నులలాభమును ప్రభుత్వముపొందవలెనా, లేక పురపాలకసంఘము పొందవలెనాయనువిషయము యుద్ధానంతరము ఆలోచించబడును. నాలుగణాలవరకు అంతకంటె తక్కువగాయుండే మొత్తము మొదలుకొని ౧-౮-౦వరకు పైసలపన్ను రూ. ౭-౮-౦ లనుండి రూ. ౧౦ వరకు ౧-౮-౦ లును, పదిరూపాయలకు పైన ప్రతి రూ. ౫లకును అంతకుతక్కువ మొత్తమునకును రూ. ౧-౮-౦ ల అదనపు పన్ను విధింపబడినది.

యుద్ధకాలములో నోట్ల అధికోత్పత్తి వలన కలుగు కష్టములను తప్పించుకొనుటకై ప్రజలు తప్పనిసరిగ నియమిత మొత్తములను కూడబెట్టుకొనునట్లుచేయుటయేనిర్బంధముగాకూడబెట్టు బిల్లుయొక్క ఉద్దేశము, ఈ ధనము నూటికి రూ. ౨ల వడ్డికొచ్చు ప సెక్యూరిటీ బ్యాంకులపై పెట్టబడును. ఈ ధనము ౫ సంవత్సరముల యనంతరముగాని యుద్ధానంతరముగాని ఏది మొదలు వచ్చిన ఆ సమయమునకు తిరిగిచెల్లించబడును, సంవత్సరమునకు రూ.౬౦౦౦ లకు తక్కువలాభాయముగలవ్యక్తులకును ఖండించవలసిన అధికలాభములపన్ను చెల్లించుచున్న వ్యక్తులకును ఈ నిర్బంధము వర్తించదు,

భీమా చేసినవారి క్లెయిములకు రక్షణ నొసంగుట భీమా బిల్లుయొక్క ఉద్దేశము, ఈ బిల్లు బ్రిటిషు ప్రాంతములోని బిల్లుల ననుసరించి సిద్ధము చేయబడినది.

ఈ బిల్లులేగాక గత సంవత్సరము అంగీకరింపబడిన అధికలాభముల పన్ను బిల్లు ప్రజల లాభమును దృష్టియందుంచుకొని మహాఘనతవహించిన నిజాం ప్రభువవర్యులు సూచించిన మార్పులననుసరించి తిరిగి ప్రవేశపెట్టబడి శాసనసభలో చర్చకు వచ్చి అంగీకరింపబడినది.

నిజాం స్టేటురైల్వే చట్టము హైదరాబాదు నోట్ల చట్టము స్టేటుబ్యాంకు చట్టములను చట్టములలో ప్రతిపాదింపబడిన సవరణలు సభ ఎదుట పెట్టబడినవి, ఇవి అన్నియు అంగీకరింపబడినవి.

రైల్వేనిర్వాహకుల నిర్లక్ష్యము వలన ప్రైవేటు కొనిగాని పట్టాలు తప్పి పడిపోయినపుడని రైలులో ప్రయాణము చేయుసమయమున ప్రమాదములలో గాయములు ఏర్పడిన ప్రయాణీకులకు ఇచ్చు నష్టపరిహారము వేయి రూపాయిలకు ఎక్కువకాని మొత్తముగా నిర్ణయించుచున్నది.

సమావేశము ముగియు సమయమున నవాబు అస్కర్‌యార్జంగు బహద్దరుగారు ఈ సభయొక్క తరువాత సమావేశము ఫిబ్రవరి ౨౭ వ తేదీన ఘ. వ. శ్రీ నిజాం ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గ సభయొక్క న్యాయశాఖ సభ్యులగు గౌరవనీయులైన నవాబు అలంయార్జంగ్ బహద్దరుగారి అధ్యక్షతక్రింద జరుగునని ప్రకటించిరి,

హోలీ ఊరేగింపు

తేది. ౨౭ ఫర్వర్ది మంగళవారం ఆర్యసమాజం కాచేగూడెంలో ఉదయం ౧౧ గంటలకు హవనము మరియు భజన తదుపరి ఝండావందనము మరియు ౨ గంటలనుండి గత వర్షానుసారము కాచేగూడెం నుండి (ఓం) జండ కీర్తాగంటు ఆర్యసమాజము జులూసులో కలిసి తిరుగును, ధర్మప్రేమీయులు సమయమునకు రాగలరని ప్రార్థన

ఇట్లు
మంత్రి

నిజాంరాష్ట్రీయాంధ్రసారస్వత పరిషత్తు

ఖమ్మంమెట్టు ౨౩-౨-౪౫

పై సమితివారి యాజమాన్యమున జరుపబడుచున్న గ్రంథాలయ సప్తాహ సందర్భముగాది౨౨-౨-౪౫ సాయంత్రం స్థానిక విద్యార్థిసంఘ గ్రంథాలయమున వ్యాసరచన పోటీలు శ్రీయుత ఇటికాల సీతారామరావుగారి అధ్యక్షతన ఏర్పాటుచేయబడినవి. పోటీ ఫలితములు నిర్ణయించుటకు శ్రీయుత కోదాటి నారాయణరావుగారు శ్రీయుత డాక్టరు టి ఉపేంద్రరావుగారు శ్రీయుత మాజేటి సూర్యప్రకాశరావుగారు శ్రీయుత కాట్నూరి రామానుజస్వామిగారు అధ్యక్షులవారున్నూ నిర్ణయింపబడిరి. శ్రీయుత యస్. నర్సింహరామయ్యగారు ప్రథములుగను, నర్సింహరావుగారు ద్వితీయులుగను విజయముగాంచిరి విద్యార్థులలో ఒక అయిదవతరగతి విద్యార్థికూడ పోటీచేసెను. విద్యార్థి ఉత్సాహమును శ్రీయుత డాక్టరు ఉపేంద్రరావుగారు మిక్కిలి ప్రశంసిస్తూ కొన్నిపుస్తకములు బహూకరించునిమిత్తము రెండురూపాయిలు యిచ్చిరి. వీరి ప్రశంసనమును సమితివారు అభినందించుచూ డాక్టరుగారికి కృతజ్ఞతను తెలియపరచనైనది.

ఇట్లు
ముగ్గల తిరుమలరావు సమితి కార్యదర్శి

గొప్పమిలిటరీ ఉరేగింపు

హైద్రాబాదు-౨౩-ఫిబ్రవరి,

విజయోత్సవాలకు అంకురార్పణగా, హైదరాబాదు శికింద్రాబాదు నగరములలో ౨౬ఫిబ్రవరి సోమవారమునాడు (హైద్రాబాదు యుద్ధవారపు ప్రారంభదినము) ఫతై మైదానమునుండి గొప్ప మిలిటిరీ ఉరేగింపు బయలుదేరును ఇందు నూరు రకరకముల మిలిటిరీ మోటార్లు కాల్బలములు గుర్రపు దళములు రెడ్‌క్రాస్ దళములు పాల్గొనును వివిధ యుద్ధరంగములలో పనిచేసివచ్చిన బ్రిటీషు బారతీయసైనికులు గూడ యిందు పాల్గొందురు ఇంతేగాక సివిల్‌శాఖకు సంబంధించిన పోలీసు ఫైర్ సర్వీసు మొదలైనవారుగూడ పాల్గొందురు

ఈఉత్సవము ఉదయము ౯గంటలకు ఫతేమైదానమునుండి బయలుదేరి ఆబిద్‌షాప్ మోజంజాహీ మార్కెట్ ద్వారా చార్మినార్ వద్దకు పోవును. అప్పుడు ఘ. వ. బిరార్ యువరాజుగారు సలామునందుకొందురు అచటనుండి బయలుదేరి పత్తర్‌గట్టీ జమీలాబాగ్ ద్వారా శికింద్రాబాదుకువెళ్ళును అచట అలెగ్జాండ్ర రోడ్డులో గౌ॥బ్రిటీషు రెసిడెంట్‌గారు సలాము తీసుకొందురు అటనుంటి బయలుదేరి ఉత్సవము బేగంపేటద్వారా మరల ఫతేమైదానమునకు చేరును ప్రజలందరును బాగుగా చూచుటకు వీలుండునట్లు వరిమైళ్ళ వేగముగా మాత్రమే నడుచును.

౧౯౫౦లో మూడవ ప్రపంచ యుద్ధం

లండన్ ఫిబ్రవరి౨౩

అమెరికాయందలి ..... అనుపత్రికయొక్క యువాదపు సంపాదకుడు గోబ్బెల్సు ఒక వ్యాసము వ్రాస్తూ ౧౯౫౦ సంవత్సరములో మూడవప్రపంచ యుద్ధము ప్రారంభమౌనని ద్యోతకము వ్రాసినాడట. యాల్టా సమావేశముయొక్క తీర్మానములు ... చేయుచు కొలదికాలములో మరల గొప్ప యుద్ధము తప్పదని, అది మొదలు బ్రిటిషు రష్యాలమధ్య గలుగునని తరువాత రష్యా అమెరికాపై యుద్ధప్రకటన చేయునని, అనాడు అమెరికనులు యాల్టాసమావేశము ఎంత విషగడియల్లో జరిగిందిరా! అని వాపోతారని వ్రాశాడు.

హైదరాబాదుయుద్ధవారము

ఘ.వ.శ్రీబిరారుయువరాణివారి

విశిష్ట పోషకత్వమున

బేగంపేట విమానస్థానములో ఆదివారము 4 మార్చి 1945నాడు

సాయంకాలము 5గంటలనుండి

గొప్ప విమానసేనా ప్రదర్శనము

హైదరాబాదులో ప్రప్రథమముగా ప్రదర్శింపబడుచున్న యీవిచిత్ర ప్రదర్శనమును వదలివేయకుడు అతి నూతనమైన విమానములు, బట్లుగా ఎగురుట చిత్రవిచిత్రాలు, ఫైటరు బాంబరు.

• • • •

నేల మీద విమానములు ...గా జరుగు పెద్దతరహా విన్యాసాలు, అగ్నినార్పు విధములు మొదలైనవి.

ప్రదర్శింపబడును

• • • •

విమానములు భూసామాగ్రి సాంకేతికము కౌంటర్లకొని సమీపమునకు వెళ్లి చూడవచ్చును ఇవి ఆదివారము సాయం 4నుండి7-30 వరకు తెరచియుండును.

• • • •

సరసమైన ధరలకు ఫలహారములు దొరకును

రిజర్వుడు టిక్కట్లు రు10- ఐదులకు హైద్రాబాదు టౌన్‌హాల్‌యందు శికింద్రాబాద్ క్లబ్బునందు దొరకును- రిజర్వుకాని టిక్కట్లు రు1-0-0 0 8 0లకు విమానాశ్రయము లోపలికి పోవుచోటనే ప్రదర్శనము నాటిమధ్యాహ్నము నుంచి అమ్మబడును.

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Press, Editor, S. PrathapaReddy, BABL.